

పనుల్లో పారదర్శకత పెంచేలా..

● ఉపాధిహామీ పథకం కోసం ప్రత్యేక యాప్ ● జన్‌మన్‌రేగా యాప్‌లో పూర్తి సమాచారం
● అవకతవకలపై ఫిర్యాదుకు అవకాశం

ఉపాధి హామీ పనిలో కూలీలు(ఫైల్)

వాంకిడి, జనవరి 6(ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో జరుగుతున్న అవకతవకలను నిర్మూలించేందుకు కేంద్రప్రభుత్వం ప్రత్యేకదృష్టి సారించింది. పారదర్శకత, జవాబుదారీతనం మరింత పెంచి అవకతవకలకు చెక్ పెట్టేందుకు జన్‌మన్‌రేగ యాప్ ఆవిష్కరించింది. కూలీలుపని హాజరు, జాబ్‌కార్డు, మస్టర్‌ల వివరాలు, డబ్బుల చెల్లింపులు, యాప్‌లో చూసుకోవచ్చు. ఖాతా వివరాలు సరిగ్గా లేకపోవడం, చేసిన పని డబ్బులు ఖాతాల్లో జమ కాకపోవడంతో చాలామంది కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక మీదట వారు ఈ యాప్‌లో కూలీ చెల్లింపు ఆల స్యానికి కారణాలు ఇతర వివరాలు తెలుసుకోవచ్చు.

● అవగాహన కరువు..

ప్రభుత్వం ఈ యాప్‌ను రూపొందించినప్పటికీ ఇంకా ప్రజల్లోకి వెళ్లలేదు. దీంతో చాలామంది కూలీలు డబ్బులు పడకపోవడం తదితర సమస్యలతో కార్యాలయాల చుట్టూ తిరుగుతన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో కూలీలకు యాప్‌పై అవగాహన కల్పిస్తే ప్రయోజన కరంగా ఉంటుంది.

● జిల్లాల వారీగా జాబ్‌కార్డులు, కూలీల వివరాలు

జిల్లా	జాబ్‌కార్డులు	కూలీలు
కుమరం భీం	1,23,537	2,52,855
ఆదిలాబాద్	1,67,638	3,38,457
నిర్మల్	1,70,205	3,30,076
మంచిర్యాల	1,21,464	2,40,855

● సద్వినియోగం చేసుకోవాలి



జన్‌మన్‌రేగా యాప్‌లో ఉపాధిహామీ పథకానికి సంబంధించి పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుంది. యాప్‌లో జాబ్‌కార్డు ఉన్న ప్రతివ్యక్తి వివ రాలు కనిపిస్తాయి. ఇతరులు కూడా గ్రామాల వారీగా జరుగుతున్న పనులు, ఖర్చుల వివరాలు తెలుసుకోవచ్చు. కూలీలు కార్యాలయాల చుట్టు తిరిగి ఇబ్బందులు పడకుండా ఈయాప్ దోహదపడుతుంది. ఉపాధిహామీలో ఏమైనా అవకతవకలు జరిగితే ఫిర్యాదు కూడా చేసుకోవచ్చు. ఈ యాప్‌పై కూలీలకు అవగాహన కల్పిస్తున్నాము. కూలీలు ఈ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి.

- శ్రావణ్, ఉపాధిహామీ ఏపీవో, వాంకిడి

● సమస్యలుంటే.. ఫిర్యాదు చేయొచ్చు

ఈ యాప్‌ను సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకొని ఓపెన్ చేసిన తర్వాత రాష్ట్రం, జిల్లా, మండలం, గ్రామాన్ని ఎంపిక చేసుకోవాలి. అనంతరం జాబ్ కార్డు నంబర్‌ను నమోదు చేస్తే కూలీకి సంబంధించిన వివరాలు వస్తాయి. పనిరోజులు, హాజరు, ఖాతాలో పడిన డబ్బులు వంటి సమగ్ర సమాచారం కనిపిస్తుంది. డబ్బులు జమకాకపోతే ఎందుకు కాలే దో కారణం కూడా ఈ యాప్‌లో తెలుస్తుంది. గ్రామాల వారీగా జరిగిన పనులు, ఖర్చు వవరాలు కూడా తెలుసుకోవచ్చు. అవకతవకలపై ఫిర్యాదు కూడా చేయవచ్చు.

సంక్షిప్త సమాచారం..

జాతర పోస్టర్ల విడుదల

ఆసిఫాబాద్ రూరల్: మండలంలోని ఉల్లిపిట్టలోని అయ్యకభీమన్న దేవస్థానం వద్దనిర్వహించే జాతరపోస్టర్లను మాజీ ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్ సోమవారం ఆవిష్కరించారు.

నీటిసరఫరా బంద్

ఆసిఫాబాద్ రూరల్: సమ్మర్ సీజన్ యాక్షన్‌ప్లాన్‌లో భాగంగా అడప్రాజెక్టు వద్ద మిషన్‌భగీరథ పనులు చేపడుతున్నట్లు డీఈఈ ఎండీ ఇర్ఫాన్‌అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఆసిఫాబాద్, వాంకిడి, రెబ్బెన, సిర్పూర్ నియోజకవర్గం, బెల్లంపల్లి నియోజకవర్గానికి ఈనెల7 ఉదయం 6నుంచి ఈనెల9 ఉదయం 6 గంటల వరకు నీటిసరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

కొనసాగుతున్న దీక్ష

ఆసిఫాబాద్‌రూరల్: డిమాండ్లను పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్షా అభియాన్‌ఉద్యోగులు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 28వ రోజుకు చేరుకున్నాయి.

మైదానాల్లో ఎగురవేయాలి

ఆసిఫాబాద్‌రూరల్: పతంగులను మైదానాల్లో ఎగురవేయాలని విద్యుత్‌శాఖ ఎస్ఈ రాథోడ్ శేషారావు కోరారు. విద్యుత్ లైన్లవద్ద, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద పతంగులు ఎగురవేసినట్లయితే వాటిపై పడి ప్రమాదాలు, విద్యుత్‌ఘాతాలు జరిగే అవకాశం ఉందన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

ఆసిఫాబాద్‌రూరల్: సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా పట్టణంలోని జన్కాపూర్ ఎస్సీకాలనీలో సోమవారం 100కేవీఏ నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎస్ఈ శేషరావు ప్రారంభించారు.

నియామకం

ఆసిఫాబాద్: పట్టణ పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలిగా జంజిరాల పుష్పలత, ప్రధానకార్యదర్శిగా చెన్నూరి సునీతను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పూజలకు తరలిన గిరిజనులు

వాంకిడి: మండలంలోని సర్కెపల్లి జలపాతం వద్ద జంగుబాయి దేవతకు పూజలు నిర్వహించేందుకు సోమవారం గిరిజనులు తరలివెళ్లారు. ఎడ్లబండ్లపై బాజాభజంత్రీలతో సర్కెపల్లి అటవీప్రాంతంలో జంగుబాయి దేవతకు ప్రత్యేకపూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

● రైతు భరోసా కింద ఏడాదికి రూ.15వేలు ఇవ్వాల్సిందే ● ప్రజల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం ● ఎమ్మెల్సీ కవిత

ఆసిఫాబాద్/ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్‌ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సోమవారం ఎమ్మెల్యే కోవ లక్ష్మి నివాసంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రైతుభరోసా కింద ఏడాదికి ఎకరానికి రూ.15 వేలు ఇవ్వాల్సిందేనని రూ.12వేలు ఇచ్చి చేతులు దులుపుకుంటామంటే కుదరదన్నారు. ఆదివాసీలపై కాంగ్రెస్ ప్రభుత్వం సీతకన్ను ప్రదర్శిస్తోందన్నారు. కేసీఆర్ హయాంలో ఆదివాసీలకు 4.5లక్షల ఎకరాలకు 2.5లక్షల మందికి అటవీహక్కు పత్రాలు అందజేశామన్నారు. కేసీఆర్ హయాంలో మొదలు పెట్టిన పథకాలను ప్రభుత్వం కొనసాగించాలన్నారు. సర్వశిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని గతంలో రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు చాయి తాగినంత సులువుగా సమస్య పరిష్కరిస్తామని ఏడాదిగా ఎన్ని చాయ్‌లు తాగారో కానీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి మాత్రం ఆయనకు సమయం దొరకడంలేదని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఇందులో భాగంగానే కేటీఆర్‌పై అక్రమ కేసు నమోదు చేశారన్నారు. తాము కేసీఆర్ సైనికులమని, దేనికి భయపడే ప్రసక్తిలేదన్నారు. ధైర్యంతో ప్రభుత్వాన్ని ఎదురుకుంటామని ప్రజలకోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. సమావేశంలో ఆసిఫాబాద్, బోథ్ ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, అనిల్ జాదవ్, జిల్లా పరిషత్ మాజీచైర్మన్ రాథోడ్ జనార్దన్, రవీందర్‌సింగ్, తెబోకా సంఘం నాయకుడు రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు అలీబీన్ అహ్మద్, సంజీవ్, మాజీ జడ్పీటీసీలు కోవ అరుణ, అజయ్, ద్రుపదబాయి, చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు మర్సుకోల సరస్వతి, జాబిరే రవీందర్, నిసార్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

శైలజ కుటుంబానికి పరామర్శ..

వాంకిడి: వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటూ ఫుడ్‌పాయిజన్‌తో మృతిచెందిన మండలంలోని దాబా గ్రామానికి చెందిన విద్యార్థిని శైలజ కుటుంబాన్ని ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. విద్యార్థిని శైలజ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థిని తల్లిదండ్రులు చౌదరి మీరాబాయి, చౌదరి తుకారాంకు రూ.2లక్షల చెక్కు అందజేశారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ నియామకపత్రం అందజేశారా లేదా తెలుసుకోవాలని ఇంటి నిర్మాణంకోసం అధికారులు తీసుకుంటున్న చర్యలపై తెలుసుకోవాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మికి సూచించారు. శైలజ తమ్ముడు చౌదరి నవునాత్ ఉన్నతచదువులకు అయ్యే ఖర్చులను భరించనున్నట్లు పేర్కొన్నారు. అధైర్యపడొద్దని బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని వారికిభరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వాంకిడి మాజీజడ్పీటీసీ అజయ్‌కుమార్, బండె తుకారాం, కిర్మిల్లా వినోద్, మండలంలోని మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం..

జైనూర్: జైనూరు ఘటనలో హత్యాచారయత్నానికి గురైన బాధితురాలిని సోమవారం ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. ఈ సందర్భంగా ఘటన పూర్వపరాలను బాధితురాలిని అడిగి తెలుసుకున్నారు. బాధితురాలికి రూ.2లక్షల చెక్కును అందజేశారు. అనంతరం గ్రామస్థులు ఎమ్మెల్సీ కవితను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆదివాసీ మహిళలతో కలిసి ఎమ్మెల్సీ కవిత నృత్యాలుచేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఆత్రం శంకర్, మండల సహకార చైర్మన్ కొడప హన్నుపటేల్, భీం మనుమడు కుంరం సోనేరావ్, మాజీసర్పంచులు పాల్గొన్నారు.



వాంకిడిలో విద్యార్థిని శైలజ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కవిత

ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం

కెరమెరి: ఎమ్మెల్సీ కవిత సోమవారం ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా కెరమెరిలో మీదుగా వెళ్లడంతో కెరమెరిలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యకర్తలు అధైర్యపడవద్దని రానున్న రోజుల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం పంపిణీ



కాగజ్‌నగర్: విద్యార్థులకు అల్పాహారం పెడుతున్న నాయకులు

కాగజ్‌నగర్/బెజ్జూరు/పెంచికలపేట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్, బెజ్జూరు, పెంచికలపేట ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే విద్యార్థులకు ఎమ్మెల్సీదండె విఠల్ అందజేస్తున్న అల్పాహారాన్ని కాంగ్రెస్‌నాయకులు ప్రారంభించారు. విద్యార్థులకు అల్పాహారం అందజేస్తానని ఎమ్మెల్సీ దండే విఠల్ ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో ఆయామండలాల్లో చదువుతున్న విద్యార్థులకు కాంగ్రెస్ నాయకులు సోమవారం నుంచి అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు.

గజ గజ..

సిర్పూర్(యు)లో 8.9డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదు

ఆసిఫాబాద్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(యు)లో సోమవారం 8.9డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయింది. తిర్యాణి మండలం గిన్నెధరిలో 9.1డిగ్రీలు, కెరమెరిలో 10.2డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చలికి ఏజెన్సీ మండలాలు వణికిపోతున్నాయి.

బెజ్జూరు: మండలంలో చలితీవ్రత పెరిగింది. దీంతో చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రాత్రులు ప్రజలు చలి మంటలు కాగుతున్నారు. ఉదయం 8దాటినా సూర్యుడు కనిపిం చకపోవడం, దీనికితోడు చల్లటిగాలులు వీస్తుండడంతో జనం బయ టకు రాలేని పరిస్థితినెలకొంది. చలికి ముఖ్యంగా చిన్నారులు, వృద్ధుల్లో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వాళ్ల జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

ఆపరేషన్ స్మైల్‌ను సమర్థవంతంగా నిర్వహించాలి: కలెక్టర్

ఆసిఫాబాద్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): బాలల సంక్షేమంలో భాగంగా జిల్లాలో చేపట్టిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఆర్డీవో లోకేశ్వర్‌తో కలిసి పోలీసు, రెవెన్యూ, కార్మిక,విద్య,వైద్యశాఖల అధికారులు, మహిళా శిశుసంక్షేమశాఖ అధికారులు, బాలల పరిరక్షణ అధికారులు, బాలలసంక్షేమకమిటీ ప్రతి నిధులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల1నుంచి 31వరకుఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ముఖ్యంగా 14ఏళ్ల లోపు వయసు గల బాలబాలికలు ఎట్టి పరిస్థితుల్లో బాలకార్మికులుగా ఉండకూడదన్నారు. ఇటుక బట్టీల తయారీ, ఇతర పరిశ్రమలు, హోటళ్లు, వ్యవసాయరంగం, ఇతర ఏ రంగంలో అయిన బాల కార్మికులను నియమించుకుంటే సంబంధిత యజమానులపై కేసు నమోదు చేస్తామన్నారు. ఎవరైనా బాల కార్మికులు పనులలో ఉంటే చైల్డ్‌కేర్ నంబరు 1098కు సమాచారం అందించాలన్నారు. సమావేశంలో జిల్లా సంక్షేమాధికారి భాస్కర్, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, ఎస్సీ అభివృద్ధి అధికారి సజీవన్, బాలల సంరక్షణ అధికారి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి..

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టిసారిస్తామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్‌లు దీపక్ తివారి, డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వాంకిడి మండలం గోయగాం గోండుగూడకు చెందిన రాంషావ్ తనకు దివ్యాంగ పెన్షన్ ఇప్పించాలని అర్జీ సమర్పించాడు. ఆసిఫాబాద్ పట్టణంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన అన్నం సత్తమ్మ ప్రజాపాలన దరఖాస్తులో తన ఆధార్ నెంబరు తప్పుగా వచ్చిందని సరిచేయాలని దరఖాస్తు అందజేశారు. తిర్యాణి మండలం గంభీరావుపేటకు చెందిన శివయ్య తనతండ్రి పేరిట ఉన్న మండలంలోని దోంల్ల, ఏదుల పహాడ్ గ్రామశివారులో గల భూమిని తన సోదరుల పేరిట సమానంగా పట్టాచేయాలని ఆర్జీ సమర్పించాడు. మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా దామోర్మి తాలూకా టాకిరి గ్రామానికి చెందిన శ్రీదేవి వాంకిడి శివా రులో గల పట్టాను రద్దుచేయాలని అర్జీ సమర్పించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని నౌగాంబస్తీకి చెందిన శారద తన భర్త పుట్టుకతో శారీరక దివ్యాంగుడు అయినందున తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు. కౌటాల మండలం సదాశివపేటకు చెందిన హరిదాస్ తనకు స్వయం ఉపాధి పొందటానికి బ్యాంకురుణం ఇప్పించాలని, చింతలమానేపల్లి మండలం కర్జవెల్లికి చెందిన జనాబాయి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, కాగజ్‌నగర్ మండలం నజ్రుల్ నగర్‌కు చెందిన మీరారాణి మండల్ తన సోదరులు తనకు తెలియ కుండా తనపేరిట గల పట్టాను వారిపేరిట చేసుకున్నారని పరిశీలించి న్యాయం చేయాలని అర్జీలు సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం తుమరిగూడకు చెందిన సుందరబాయి తన భర్త మరణించి నందున తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు.



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలి..

సనాతన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆయన కెరమెరి మండలం సావర్‌ఖేడ గ్రామ పంచాయతీ పరిధిలోని ఇందాపూర్‌లో గల పోతరాజు ధర్మరాజు దేవస్థానజాతరకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈనెల 15నుంచి 17వరకు జరుగనున్న జాతరనుఅధికారులు, సభ్యులు విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు రాజు, ధర్ము, దేవ్‌రావు, రాము తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలి



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్ రూరల్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం మండలంలోని కుటోద గ్రామంలో భీమయ్యక్ ఆలయంలో ఆయన ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంవద్ద రూ.2.5లక్షలతో ఏర్పాటుచేసిన నీటి సరఫరా విద్యుత్ మోటారును ప్రారంభించారు. ఆలయ వార్షికోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన కబడ్డీపోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్‌చైర్మన్ అలీబీన్ అహ్మద్, నాయకులు శంకర్, తిరుపతి, జంగు,పావుగా, భీము, రాము,సోము, జైతు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌ను ముట్టడించిన హమాలీలు



హమాలీలను అడ్డుకుంటున్న పోలీసులు

ఆసిఫాబాద్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): హమాలి రేట్ల పెంపు జీవోను వెంటనే విడుదల చేయాలని సమ్మెచేస్తున్న హమాలీలు సోమవారం కలెక్టరేట్‌ను ముట్టడించారు. గతంలో జరిగిన ఒప్పందంప్రకారం సివిల్ సప్లయి హమాలీల హమాలి రేట్ల పెంపు జీవోను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఆరురోజులుగా వారు సమ్మె చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరెండు సంవత్సలకు ఒకసారి హమాలి రేట్లు పెంచేందుకు అంగీకరించి జీవో విడుదల చేస్తామన్నారు. ఆ ఒప్పందం ప్రకారం 1.1.2024నుంచి కొత్త రేట్ల ఒప్పందం జరగాల్సి ఉందన్నారు. వెంటనే పెంచిన రేట్ల జీవోను విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు దివాకర్, సుధాకర్, కుమార్, కిషన్, దత్తు, శ్రీనివాస్, రాజన్న, కొమురక్క, సత్యనారాయణ, కిషన్, కిషన్, నారాయణ, దయాకర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామంలోని మహాత్మాజ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినులు బెల్లంపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ చాటారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని నందిని, విషిత, అంజలి, ప్రేరణ, మేఘన, అక్షయ, వైశాలి, శైలజలు గోల్డ్‌మెడల్ సాధించగా అభినయ సిల్వర్‌మెడల్ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ప్రిన్సిపాల్ రత్నాబాయి, ఉపాధ్యాయులు అభినందించారు.

జాతీయస్థాయి సైకిల్‌పోలో చాంపియన్ పోటీలకు ఎంపిక



విద్యార్థి నాగేశ్వర్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

తిర్యాణి, జనవరి 6(ఆంధ్రజ్యోతి): తిర్యాణి ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థిని కర్పెత నాగేశ్వర్ ఇటీవల కరీంనగర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కబనర్చి ఈనెల11నుంచి 15వరకు వెస్ట్‌బెంగాల్‌లోని రాణాఘాట్‌లో జరిగే జాతీయస్థాయి సైకిల్‌పోలో చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శంకర్ తెలి పారు. ఈ సందర్భంగా విద్యార్థిని డీడీ రమాదేవి, డీఎస్‌వో మీనారెడ్డి, ఏసీఎంవో ఉద్దవ్, ఏటీడీవో చిరంజీవి, సిబ్బంది అభినందించారు.

ఆరు గ్యారెంటీల పేరుతో మోసం



మాట్లాడుతున్న కేసరి ఆంజనేయులు గౌడ్

కాగజ్‌నగర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో మోసం చేసిందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కేసరి అంజనేయులుగౌడ్ తెలిపారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆత్మీయ భరోసా పేరుతో రైతుకు రూ.12వేలు ఇస్తామని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదన్నారు. అలాగే ఆరు గ్యారంటీలు కూడా అమలు కావటం లేదన్నారు. వీటన్నింటినీ ప్రజలు గమనిస్తున్నట్లు తెలిపారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు కుందారపు బాలకృష్ణ, మల్రాజ్ రాంబాబు, చేవూరి నవీన్ గౌడ్, జంగపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలు మానుకోవాలి

కాగజ్‌నగర్ టౌన్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ అన్నారు. సోమవారం రిటైర్డ్ ఎంప్లాయిస్ భవన్‌లో 'మతోన్మాదం- రాజ్యాంగం' పరిరక్షణ అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. బీజేపి పాలిత రాష్ట్రాల్లో కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పనిదినాలు రద్దు చేసి 12గంటల పనిదినం అమలులోకి తెచ్చారన్నారు. రైతులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కనీసవేతనం, పెన్షన్, ప్రైవేటీకరణ ఆపాలని, బహుళజాతి కంపెనీలకు కేంద్రం తొత్తుగా మారిందని విమర్శించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్, జిల్లా ప్రధానకార్యదర్శి ముంజం శ్రీనివాస్, అంగన్వాడీ, ఆశా, మధ్నాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు మల్లేశ్వరి, పద్మ, మాయ, గౌస్, మధు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్

మద్యం మత్తులో యువకుడి వీరంగం

భీమిని, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో మండల కేంద్రంలో ఓ యువకుడు సోమవారం వీరంగం సృష్టించాడు. బొక్కలగుట్టకు చెందిన యవకుడు ఇర్ఫాన్ పెద్దపేట గ్రామానికి చెందిన ఓ యువతితో రెండు నెలల క్రితం పెళ్లి చూపులు జరిగాయి. అతని ప్రవర్తన నచ్చక యువతి తల్లిదండ్రులు వేరే పెళ్లి సంబంధాలకు ప్రయత్నిస్తున్నారు. అది తెలుసుకున్న యువకుడు యువతి బంధువులు పాఠశాలలో ఉన్నారని తెలుసుకోని మద్యం మత్తులో హల్‌చల్ సృష్టించాడు. ఉపాధ్యాయులు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు నచ్చచెప్పి అక్కడినుంచి పంపించేందుకు ప్రయత్నించగా వారిని దూషించాడు. ఈ క్రమంలో యవకుడు జేబులో ఉన్న బ్లేడుతో చేయి కోసుకోగా పోలీసులు ప్రాథమిక ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యువకుడు షేక్ ఇర్ఫాన్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

ఎస్ఐ చితకబాదాడని ఆరోపణ

కన్నెపల్లి, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న మంచిర్యాలలోని ఎన్‌టీఆర్‌నగర్‌కు చెందిన చింతల కృష్ణమనోహర్‌ను ఎస్ఐ గంగారాం చితకబాదినట్లు నిందితుడు ఆరోపించారు. తమకు స్టేషన్ బెయిల్ ఇవ్వాలని కోరగా దూషిస్తూ కొట్టాడని ఆరోపించారు. స్టేషన్ బెయిల్ ఇవ్వాలని కోరగా లంచం అడిగాడని, సోమవారం స్టేషన్‌కు రాకపోతే నీ అంతు చూస్తానని బెదిరించాడని ఆరోపించారు. ఎస్ఐ గంగారాంను వివరణ కోరగా డిసెంబరు 15న రేషన్ బియ్యం తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అప్పటి నుంచి రోజు స్టేషన్‌కు వచ్చి ఆటో రిలీజ్ చేయాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అధికారుల నుంచి రిలీజ్ ఆర్డరు తీసుకు వస్తేనే ఇస్తామని చెప్పినా వినిపించుకోవడం లేదన్నారు. ఆటో రిలీజ్ ఆర్డర్ ఇవ్వడం లేదని మనసులో పెట్టుకుని తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నాడని ఎస్ఐ తెలిపారు.

కాగజ్‌నగర్ బస్టాండులో చోరీ

కాగజ్‌నగర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ బస్టాండులో సోమవారం ఉదయం పోచమ్మ బస్తీకి చెందిన రమాదేవి బ్యాగులోంచి రెండు తులాల బంగారం చైన్, రూ.2వేల నగదును గుర్తు తెలియని దొంగలు అపహరించారు. ఈ మేరకు బాధితురాలు కాగజ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వోపై హెచ్‌ఆర్‌సీలో ఫిర్యాదు

బెల్లంపల్లి, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో దేవయ్యపై సోమవారం హెచ్‌ఆర్‌సీలో ఫిర్యాదు చేసినట్లు ఆరిజన్ డెయిరీ నిర్వహకుడు ఆదినారాయణ తెలిపారు. బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ఏరియాలో తనపై హత్యాయత్నం చేసిన వారిపై వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశానన్నారు. వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో దేవయ్య నామమాత్రపు కేసులు నమోదు చేశాడని, తనపై దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించాలని ఎస్‌హెచ్‌వో దృష్టికి తీసుకువెళితే పట్టించుకోవడం లేదన్ని తెలిపారు. కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేశానని పేర్కొన్నారు.

కరాటే పోటీలో విద్యార్థుల ప్రతిభ

దండేపల్లి, జనవరి6(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి ఆల్ స్టైల్ కరాటే కుంగ్‌ఫూ పోటీలలో లింగాపూర్ ఆదర్శ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి గోల్డ్, సిల్వర్ మెడల్ సాధించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్‌బాబు, కుంగ్‌ఫూ మాస్టర్ బచ్చల అంజన్నలు తెలిపారు. కాసిపేట మండలం సోమగూడెంలో ఆదివారం జరిగిన అండర్ 13, 14 విభాగంలో 9మంది గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ సాధించారు. సోమవారం లింగాపూర్ పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్, పీఈటీ, ఉపాధ్యాయులు అభినందించారు.

అభివృద్ధిని ఓర్వలేకనే బీఆర్ఎస్ నిరసన



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

జైపూర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు నిరసనలు చేపడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫయాజుద్దీన్, జిల్లా నాయకులు రిక్కుల శ్రీనివాస్‌రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధిని చూసి తట్టుకోలేక కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయాలని, ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారన్నారు. కాంగ్రెస్‌లో నుంచి బీఆర్ఎస్‌లో చేరిన రాజరమేష్ కాంగ్రెస్ పార్టీని విమర్శించడం హాస్యస్పదంగా ఉం దన్నారు. రమేష్, తిరుపతి, రాజు, శివ పాల్గొన్నారు.

మార్కెట్‌లో పార్కింగ్ స్థలం కేటాయించాలి

మందమర్రిటౌన్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని మార్కెట్ సెంటర్‌లో వాహనాలకు పార్కింగ్ స్థలం కేటాయించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు సోమవారం ఆదిజాంబవ సంఘం నాయకులు వినతి పత్రం అందించారు. వాహనాల పార్కింగ్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మార్కెట్ సెంటర్‌లో పార్కింగ్ స్థలం కేటాయించి సమస్యను పరిష్కరించాలన్నారు. సంఘం అధ్యక్షుడు కంబాల రాజనర్సు, వర్కింగ్ ప్రెసిడెంట్ బిదునూరి శంకర్, నాయకులు పోశం, రవి, వెంకటి,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై నిరంతర పోరాటం

కాసిపేట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని టీఎంటీయూ రాష్ట్ర కార్యదర్శి శ్రీవర్ధన్ అన్నారు. సోమవారం మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడతూ మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. హవర్లీ బేస్డ్ టీచర్లు, ఒకేషనల్ టీచర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరష్కారానికి టీఎంటీయూ కృషి చేస్తుందన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 కింద జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం టీఎంటీయూ క్యాలెండర్లను విడుదల చేశారు.ఎంఈవో వెంకటేశ్వర స్వామి, నాయకులు నాగమల్లయ్య, సత్యనారాయణ, అబ్దుల్ ఖలీల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా ఆవిర్భావ వేడుకలు

బెల్లంపల్లి, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆవిర్భావ వేడుకలను సోమవారం బెల్లంపల్లిలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షురాలు భానుమతి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమానికి హాజరైన సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అబ్బోజు రమణ మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. నెలకు రూ. 26 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనురాధ, పద్మ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మామిడిలో పూత అంతంతే..



- దిగుబడిపై ప్రభావం చూపే అవకాశం
- వాతావరణ పరిస్థితులే కారణం

రెబ్బెన, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని మామిడి రైతులకు ప్రస్తుత వాతావరణం ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. ఏటా ఎన్నో ఆశలు నడుమ మొదలవుతున్న మామిడితోటల సాగులో చివరికి రైతులకు నష్టాలే మిగులుతున్నాయి. అనుకున్న సమయానికి పూతరాక పోవటం, వచ్చినా కొద్దిపాటి పూత కాస్త ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా రాలి పోతుండటంతో దిగుబడి తగ్గిపోయి రైతులు నష్టాల బాట పడుతున్నారు. తోటలను కౌలుకు తీసుకొని సాగు చేస్తున్న రైతుల పరిస్థితి మరింత దారుణం ఉంటోంది. కిందటేడు అకాల వర్షాలతో సగం దిగుబడి నేల రాలిపోయినా నయా పైసా పరిహారం అందలేదు. మండలంలో సాగులో ఉన్న మామిడి తోటల్లో ఈ సారి పూత అంతంత మాత్రంగానే కన్పిస్తుండటంతో నవంబరు నుంచి జనవరి వరకు మామిడితోటలు పూత దశలో ఉంటాయి. ఈసారి వాతావరణంలో ఉష్ణోగ్రతల



హెచ్చుతగ్గుల కారణంగా డిసెంబరులో పూతలు ప్రారంభమయ్యాయి. కానీ ఇప్పటివరకు తోటల్లో చెట్లకు ఆశించిన స్థాయిలో పూత కన్పించటం లేదు. జనవరి నెలాఖరుకు తోటలు 30శాతం మాత్రమే పూత వచ్చే అవకాశం ఉందని మామిడి సాగు చేస్తున్న రైతులు కలవరపడుతున్నారు. గత సంవత్సరం నెల రోజుల ఆలస్యంగా పూత రావటంతో దిగుబడి తగ్గి రైతులు నష్టపోయారు. ఆలస్యంగా వచ్చిన పూతలు కాత దశకు వచ్చేసరికి ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉండటంతో రాలిపోయి రైతులకు నష్టాలు మిగులుతున్నాయి. కాయ కోత చివరి దశలో అకాల వర్షాలతో రైతులు మరింత నష్టపోయే ప్రమాదం ఉంది. వాస్తవంగా రెబ్బెన మండలంలో 480ఎకరాల్లో మామిడి తోటలు సాగులో ఉండగా, వాతావరణంలో ఏర్పడుతున్న ఉష్ణోగ్రతల హెచ్చు తగ్గులు తోటలను తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. సాధారణంగా మామిడి తోటల్లో ఆశించిన స్థాయిలో పూత, అనుకున్న సమయానికి రావాలంటే పగటి ఉష్ణోగ్రతలు 28డిగ్రీల నుంచి 30డిగ్రీల వరకు ఉండాలి. రాత్రి ఉష్ణోగ్రతలు 20డిగ్రీల నుంచి 24 డిగ్రీల వరకు ఉండాలి. ప్రస్తుతం రాత్రి ఉష్ణోగ్రతలు 14 నుంచి 18డిగ్రీల వరకు, పగటి ఉష్ణోగ్రతలు 22 నుంచి 24డిగ్రీల వరకు నమోదు అవుతున్నాయి. దీంతో మామిడి తోటలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి. వాతావరణం కారణంగా తోటలు పూర్తిస్థాయిలో మొగ్గ దాల్చటం లేదు. ఫ్లవర్ బగ్ పూర్తి స్థాయిలో విచ్చుకోకపోవటంతో పూతలు ఆల స్యంగా వస్తున్న పూత కారణంగా పిందె సమ యానికి రాక పోవటంతో పాటు పూత, పిందె రాలి పోయే అవకాశం ఉందని ఉద్యానవనశాఖ అధికారులు చెబుతున్నారు. దాని ప్రభావం దిగుబడిపై పడే ప్రమాదం ఉందంటున్నారు. తోటల్లో పూతను మెరుగుపర్చుకునేందుకు రైతులు తగు చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

పూర్తిస్థాయిలో పూత రావడం లేదు..

-ఎంఏ నదీం, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి



జిల్లాలోని మామిడి తోటల్లో ఈ సారి పూర్తి స్థాయిలో పూత రాలేదు. కేవలం 30శాతం మేర వచ్చింది. పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదు కావటంతో ఈ సమస్య ఏర్పడుతోంది. ఫ్లవర్ బడ్ విచ్చుకోక పూత రావటం లేదు. తోటల్లో పూతను మెరుగుపర్చుకునేందుకు నాప్తలిన్ ఎసెటిక్ యాసిడ్, పూత రాలి పోకుండా పొటాషియం నైట్రేట్ వంటి మందులు పిచికారి చేస్తే ప్రయోజనం ఉంటుంది.

న్యూస్ బాక్స్

అయ్యప్ప స్వాముల ఇరుముడి

బెజ్జూరు: మండలకేంద్రంలోని రంగనాయక ఆలయంలో సోమవారం అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది.

'ఆట' క్యాలెండర్ ఆవిష్కరణ

బెజ్జూరు: మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఎంఈవో సునీత ఆదివాసీటీచర్స్ అసోసియేషన్ (ఆట) క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

జెండా పండుగ

కౌటాల: గ్రామాల్లో ఈ నెల8న భీమదేవర జెండాపండుగను ఘనంగా జరుపుకోవాలని కొలావార్ సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షుడు డబ్బాబాపు కోరారు.

గ్రామాన్ని విడదీయవద్దు

కౌటాల: తమ గ్రామాన్ని విడదీయవద్దని కౌటాల గ్రామపంచాయతీలోని సదాశివపేట, శివలింగాపూర్, నదిమాబాద్ కాలనీ ప్రజలు సోమవారం కలెక్టర్ వెంకటేష్‌దోత్రేకు వినతిపత్రంఅందజేశారు.

లైసెన్సు ఉంటేనే నడపాలి

సిర్పూర్(టి), జనవరి 6(ఆంధ్రజ్యోతి): లైసెన్సు, ఇన్సురెన్స్, అన్నిపత్రాలు ఉంటేనే ద్విచక్రవాహనాలు నడపాలని ఎస్సై కమలాకర్ అన్నారు.

వందశాతం వసూలు చేయాలి

సిర్పూర్(టి): ఇందిరమ్మ ఇళ్లసర్వే ప్రక్రియతోపాటు ఇంటిపన్నుల వసూలు వందశాతం పూర్తయ్యేలా పంచాయతీ కార్యదర్శులు కృషిచేయాలని డీఎల్‌పీవో ఉమర్ హుస్సేన్ అన్నారు.

ఆదిలాబాద్‌కు కాంగ్రెస్ నాయకులు

కాగజ్‌నగర్/జైనూర్: ఆదిలాబాద్‌లో జరిగే పార్టీసమావేశానికి కాగజ్‌నగర్, జైనూరుమండలాల నుంచి కాంగ్రెస్‌నాయకులు సోమవారం బయలుదేరి వెళ్లారు.

సమస్యలు పరిష్కరించాలని.. కాంట్రాక్టు కార్మికుల ధర్నా

మందమర్రిటౌన్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సోమవారం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ దాని అనుబంధ సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టువర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్బర్ అలీ, ఏఐటీయూసీ బ్రాంచ్‌కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ మాట్లాడారు. 33వేల మందికి పైగా కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తూ వెట్టి చాకిరికి గురవుతున్నారని తెలిపారు. సెప్టెంబరు 2022లో జాయింట్ యాక్షన్ ఆధ్వర్యంలో జరిగిన సమ్మె సందర్భంగా పలు డిమాండ్లను యాజమాన్యం అంగీకరించిందని, ఇంత వరకు వాటి అమలుకు మోక్షం లేదని మండిపడ్డారు. అనంతరం పీఎం శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందించారు కార్యక్రమంలో నాయకులు జెట్టి మల్లయ్య, ఇప్పకాయల లింగయ్య, కొమురయ్య, రాజేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బోనస్ చెల్లించాలని డ్రైవర్ల ఆందోళన

శ్రీరాంపూర్: గతేడాదికి సంబంధించిన బోనస్ చెల్లించాలని శ్రీరాంపూర్ ఓసీపీలోని జీవీఆర్ ఓబీ కంపెనీకి చెందిన 150మంది డ్రైవర్లు సోమవారం ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఓసీపీ నిర్వాసిత గ్రామాలకు చెందిన వారమని, తమ భూములు, ఇళ్లు కోల్పోయామని తెలిపారు. గతేడాది అక్టోబర్‌లో చెల్లించాల్సిన బోనస్‌ను ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ఈ నేపథ్యంలో ఆరు రోజులుగా విధులు బహిష్కరించి నిరసన చేపట్టామన్నారు. సింగరేణి అధికారులు కానీ, ఓబీ కాంట్రాక్ట్ నిర్వాహకులు కానీ తమ సమస్యను పరిష్కరించడం లేదన్నారు. తాము ఎన్నిసార్లు విన్నవించినా మేనేజర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ దాటవేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న శ్రీరాంపూర్ పోలీసులు అక్కడకు చేరుకొని కార్మికులను సముదాయించారు. అనంతరం మేనేజర్‌తో చర్చలు ఏర్పాటు చేశారు. కానీ సమస్య ఎంతకూ పరిష్కారం కాకపోవడంతో వారు వెళ్లిపోయారు.



మందమర్రిలో జీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు



ఉద్యోగుల పిల్లలకు 'చెమట చుక్కలకు తర్ఫీదు'

- నూతన పథకానికి శ్రీకారం చుట్టిన సింగరేణి



లోగోను ఆవిష్కరిస్తున్న ఉప ముఖ్యమంత్రి, సింగరేణి సీఎండీ, తదితరులు

శ్రీరాంపూర్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): కార్మికుల పిల్లలు మళ్లీ కార్మికులుగానో, ఇతర చిన్న ఉద్యోగాల్లో కాకుండా ఉన్నత స్థాయిలో స్థిరపడేందుకు సింగరేణి యాజమాన్యం 'చెమట చుక్కలకు తర్ఫీదు' అనే నూతన పథకాన్ని తీసుకురానుంది. ఈ పథకం ద్వారా కార్మికుల పిల్లలు, కోల్‌బెల్ట్ ప్రాంత యువతకు మేలు జరుగనుంది. సంబంధిత పథకం లోగోను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె కేశవరావు, మహ్మద్ షబ్బీర్ అలీ, సింగరేణి సీఎండీ ఎన్ బలరాం సోమవారం సాయంత్రం సచివాలయం ఎదుట ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహ ప్రాంగణంలో ఆవిష్కరించారు. అనంతరం సీఎండీ బలరాం మాట్లాడుతూ, ఈ పథకం సింగరేణి ఉద్యోగుల పిల్లలు అంతర్జాతీయ స్థాయిలో ఎదిగేందుకు దోహదపడుతుందన్నారు. ప్రముఖ నిపుణులతో సింగరేణి ప్రాంతంలో వర్క్‌షాపులు, సెమినార్లు, కెరీర్ గైడెన్స్ సదస్సులు నిర్వహిస్తామన్నారు. దీనివల్ల అంతర్జాతీయంగా ఉన్న అవకాశాలను కోల్‌బెల్ట్ ప్రాంత యువత తెలుసుకొని వివిధ రంగాల్లో ఉజ్వల కెరీర్‌తో స్థిరపడే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఇంధన శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, జెన్‌కో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సీఎండీని కలిసిన మాజీఎమ్మెల్యే

మందమర్రిటౌన్: సింగరేణి సీఎండీ బలరాంను సోమవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో చెన్నూరు మాజీఎమ్మెల్యే నల్లాల ఓదెలు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అదనపు ఉత్పత్తితోనే అభివృద్ధి

మందమర్రిటౌన్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : అదనపు ఉత్పత్తితోనే అభివృద్ధి సాధ్యమని సింగరేణి ప్రాజెక్టు ప్లానింగ్ డైరెక్టర్ వెంకటేషశ్వర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఏరియాలోని కేకే ఓసీపీని సందర్శించారు. రోజువారీగా సాధిస్తున్న ఉత్పత్తిని పరిశీలించారు. ఓసీపీ ప్లాన్‌లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు లేని ఉత్పత్తే లక్ష్యమని తెలిపారు. ప్రతి రోజు సమావేశాలు నిర్వహించుకుంటూ అధికారులు ఉత్పత్తి లక్ష్య సాదనకు కృషి చేయాలన్నారు. ఉత్పత్తి లక్ష్యానికి కేవలం మూడు నెలల సమయం ఉన్నందున అనుకున్న లక్ష్యానికి చేరుకుని అదనపు ఉత్పత్తి సాధించాలన్నారు. కార్యక్రమంలో జీఎం దేవేందర్, ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, ప్రాజెక్టు అధికారి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి ఏరియాలో పర్యటించిన డైరెక్టర్..

రెబ్బెన: బెల్లంపల్లి సింగరేణి ఏరియాలో సోమవారం డైరెక్టర్‌అండ్ ప్రాజెక్టు అధికారి జి వెంకటేశ్వర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కైరిగూడ ఓపెన్‌కాస్టును పరిశీలించారు. అనంతరం జీఎం శ్రీనివాస్‌ను ఉత్పత్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే సిబ్బందితో మాట్లాడుతూ 2024-25ఆర్థిక సంవత్సరంలో నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాలపై తీసుకోవాల్సిన సూచనలు, సలహాలు తెలియజేశారు. అనంతరం గోలేటిలోని భీమన్న మైదానంలో ఓపెన్ జిమ్‌ను సందర్శించారు. వృధా సామగ్రితో జిమ్ ఏర్పాటు చేయటాన్ని అభి నందించారు. కార్యక్రమంలో జీఎం శ్రీనివాస్, ఏరియా సెక్యూరిటీ అధికారి ఎన్ ఉమాకాంత్, ఏరియాసర్వే అధికారి చంద్రశేఖర్, ప్రాజెక్టు ఇంజ నీర్ వీరన్న, మేనేజర్ జె శంకర్ తదితరులు పాల్గొన్నారు.



రెబ్బెన:ఓసీ ప్రాజెక్టును పరిశీలిస్తున్న డైరెక్టర్ జి వెంకటేశ్వర్ రెడ్డి

సంస్థ అభివృద్ధికి కృషి చేయాలి: జీఎం

శ్రీరాంపూర్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): సింగరేణి అభివృద్ధికి ఇంజనీర్లు కృషిచేయాలని శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఎల్‌వి సూర్యనారాయణ అన్నారు. ఇటీవల మైనింగ్ ట్రైనీలుగా వచ్చిన ఇంజనీర్లకు శ్రీరాంపూర్‌లోని వృత్తి శిక్షణకేంద్రంలో సోమవారం ఇండక్షన్ ట్రైనింగ్ ప్రారంభం కాగా, జీఎం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గనుల్లో పని విధానాలు, రక్షణ గురించి క్షుణ్ణంగాతెలుసుకోవాలని సూచించారు. బొగ్గు ఉత్పత్తి పెరుగుదలకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం ఎన్ సత్యనారాయణ, వృత్తి శిక్షణకేంద్రం మేనేజర్ కల్లూరి వెంకటరామారావు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జీఎం సూర్యనారాయణ

క్రీడలతో విధుల్లో నైపుణ్యం పెంపు..

విధుల్లో నైపుణ్యత పెంచుకునేందుకు క్రీడలు దోహదపడతాయని శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఎల్‌వి సూర్యనారాయణ అన్నారు. వర్క్‌పీపుల్స్ గేమ్‌అండ్‌స్పోర్ట్స్ 2024-25వార్షిక క్రీడల విజేతలకు సోమవారం ప్రగతిమైదానంలోని సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమానికి జీఎం ముఖ్యఅతిథిగాహాజరై బహుమతులు అందించారు. కోల్‌ఇండియాస్థాయిలో 55కిలోల విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించిన ఎం అజయ్ తో పాటు టేబుల్‌టెన్నిస్ డబుల్స్‌లో బ్రాంజ్‌మెడల్ సాధించిన ఈశ్వరాచారి, వెంకటేశ్వరరావును ఘనంగాసన్మానించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్‌కార్యదర్శి బాజీసైదా, ఎస్‌వోటు జీఎం ఎన్‌సత్యనారాయణ, డీజీఎం (పర్సనల్) పి అరవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

పాన్‌కార్డు, ఆధార్‌కార్డు అనుసంధానం గడువు పెంపు

శ్రీరాంపూర్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): పాన్‌కార్డుతో ఆధార్‌కార్డు అనుసంధానం చేసుకునేందుకు గడువు పెంచినట్లు డీజీఎం(పర్సనల్) అరవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో డిసెంబర్31 వరకు మాత్రమేఉండగా, దానిని ఈనెల15 వరకు పెంచుతున్నట్లు ఆదాయపు పన్ను శాఖ వారు ప్రకటించినట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని కార్మికులు వినియోగించుకోవాలని కోరారు.

సమ్మయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

మందమర్రిటౌన్, జనవరి6 (ఆంధ్రజ్యోతి): స్థానికజీఎం కార్యాలయంలో ఏఎస్‌వో సర్వేచైర్మన్‌గా పనిచేస్తున్న సమ్మయ్యను క్రీడాకారులు ఆదర్శంగా తీసుకోవాలని మందమర్రి జీఎం దేవేందర్ తెలిపారు. ఇటీవల పతకాలు సాధించిన సమ్మయ్యను జీఎం కార్యాలయంలో సోమవారం జీఎం అభినందించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ పతకాలు సాధించే సమ్మయ్యలాంటి క్రీడాకారులకు సింగరేణి యాజమాన్యం చేయూతనందిస్తుందన్నారు.

సమస్యలు పరిష్కరించలేక సమావేశాలు వాయిదా

శ్రీరాంపూర్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): గుర్తింపు సంఘం ఏఐటీయూసీ సమస్యలు పరిష్కరించలేక సమావేశాలు వాయిదా వేస్తోందని సింగరేణికాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి ఆరోపించారు. ఆర్‌కే6 గనిలో నిర్వహించిన గేట్ మీటింగ్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నవంబర్‌లో డైరెక్టర్(పా)తో జరిగిన సమావేశంలో కార్మికుల ముఖ్యమైన డిమాండ్లను ప్రస్తావించలేదన్నారు. వెంటనే సీఎండీతో సమావేశం ఏర్పాటు చేసి రిటైర్ కానున్న కార్మికులకు సొంతింటి పథకం అమలు, ఆదాయపు పన్ను మాఫీ, మారుపేర్ల మార్పిడి, విజిలెన్స్ కేసులు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం నుంచి సింగరేణికి రావాల్సిన బకాయిలను వసూలు చేయాలన్నారు. కార్యక్రమంలో శ్రీరాంపూర్, మందమర్రి, ఆర్‌జీ-1 బ్రాంచ్ అధ్యక్షులు గుల్ల బాలాజీ, వెంకటస్వామి, రాజమౌళి, శ్రీరాంపూర్ బ్రాంచ్ నాయకులు పాల్గొన్నారు.

18న టోకెన్ సమ్మె

జైపూర్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జైపూర్‌లోని ఎస్టీపీపీ ఎదుట ఈ నెల 18న ఒక్కరోజు టోకెన్‌సమ్మెను నిర్వహించతలపెట్టామని హెచ్ఎంఎస్ ఎస్టీపీపీ కాంట్రాక్టు కార్మికసంఘం జనరల్ సెక్రటరీ విక్రమ్, వైస్‌ప్రెసిడెంట్ సాయికృష్ణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం జైపూర్‌లో వారు మాట్లాడారు. ఒక్కరోజు టోకెన్ సమ్మెలో కాంట్రాక్టు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు చిప్పకుర్తి సంపత్, నర్సింహారెడ్డి, రిక్కుల నర్సింహా రెడ్డి, నవీన్, ఖలీఫా, కంబాల నర్సయ్యతదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో గుర్తింపు సంఘం విఫలం

రెబ్బెన, జనవరి 6(ఆంధ్రజ్యోతి): కార్మికుల సమస్యల పరిష్కారంలో గుర్తింపుసంఘం విఫలమైనట్లు హెచ్ఎంఎస్ ప్రధానకార్యదర్శి రియాజ్ అహ్మద్ విమర్శించారు. సోమవారం కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు విధులకు వెళ్లే సమయంలో బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏ గ్రేడ్ వాహనాలు నడుపుతున్న ఈపీ ఆపరేటర్లకు ప్రమోషన్లు ఇవ్వటం లేదన్నారు. ఆయా సమస్యలను పరిష్కరించటంలో గుర్తింపు సంఘం విఫలమైందన్నారు. సమావేశంలో ఏరియా వైస్‌ప్రెసిడెంట్ రాజబాబు, బ్రాంచ్ సెక్రెటరీ శివారెడ్డి, సారయ్య, శ్రీనివాస్ తిరుపతి పాల్గొన్నారు.

ప్రశ్నార్థకంగా డబుల్ బెడ్రూం ఇళ్లు

(5వ పేజీ తరువాయి)

ఈ మేరకు ఎంపిక చేసిన లబ్ధిదారులకు రెవెన్యూ అధి కారులు పట్టాలు జారీ చేయడంతోపాటు 75 గజాల చొప్పున స్థలాలనూ అప్పగించారు. మంచిర్యాల మున్సి పాలిటీ పరిధిలోని అప్పటి 32 వార్డుల్లో 22 వార్డులకు చెందిన సుమారు మూడు వేల మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారు. వాటిలో దాదాపు 80 శాతం మంది లబ్ధిదారులు రూ.50వేల నుంచి లక్ష వరకు ఖర్చుచేసి బేస్మెంట్లు, పిల్లర్లు నిర్మించుకున్నారు. మరికొందరు స్థలాలను ఖాళీగా ఉండగా, మరి కొందరు ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. ఆ తరు వాత ప్రభుత్వం మారి ఇందిరమ్మ పథకం మరుగున పడగా, బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత డబుల్ బెడ్రూం ఇళ్ల విషయం తెరమీదకు వచ్చింది. దీంతో 2019-20 మధ్యకాలంలో అధికారులు సర్వే నెంబర్ 345లో వెలసిన నిర్మాణాలను కూల్చివేశారు. దీంతో లబ్ధిదారులు తమ వద్ద ఉన్న ఆధారాలతో ఆందోళనకు దిగడంతో అధికారులు వారితో సంప్రదింపులు జరిపారు. స్థలాలు కోల్పోయిన వారిని డబుల్ బెడ్రూం ఇళ్లకు ఎంపిక చేస్తామని, ప్రస్తుతం ఉన్న కట్టడాలను తొలగించి అదే ప్రాంతంలో డబుల్ ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అయితే డబుల్ బెడ్రూం ఇళ్లలోనూ వారికి మొండిచేయి చూపారు. ప్రస్తుతం ఇందిరమ్మ పథకం మళ్లీ తెరపైకి రావడం, గతంలో ఎమ్మెల్సీ హోదాలో పట్టాలు పంపిణీ చేసిన కొక్కిరాల ప్రేంసాగర్ రావే ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉండటంతో తమకు ఇం దిరమ్మ పథకంలో తిరిగి అవకాశం కల్పిస్తారేమోనని బాధితులు గంపెడాశతో ఎదురు చూస్తున్నారు.

మాంజా వినియోగిస్తే కఠిన చర్యలు: సీపీ

మంచిర్యాల క్రైం, జనవరి 6(ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా మాంజా విక్రయించినా, వినియోగించినా చట్టపరంగా చర్యలు తీసుకుంటా మని సీపీ శ్రీనివాస్ అన్నారు. కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎవరైనా చైనా మాంజా అమ్మినా, దాని ద్వారా ఎవరికైనా ప్రమాదం జరిగినా వారిపై కఠిన చర్య లు తప్పవని హెచ్చరించారు. దుకాణాలపై అధికారులు తనిఖీలు నిర్వహి స్తారన్నారు. చైనా మాంజాల వల్ల పర్యావరణానికి విపత్తుగా కావడంతో జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాల ప్రకారం మాంజా నిషేధించామ న్నారు. 1986 చట్టం ప్రకారం మాంజా అమ్మినా, కొనుగోలు చేసినా నేరమే నని, అమ్మిన వారిపై ఏడేండ్ల జైలుతోపాటు పది వేల జరిమానా విధి స్తారని, చైనా మాంజ అమ్మితే 100కు డయల్ చేయాలన్నారు.

డబుల్ బెడ్రూం లబ్ధిదారుల ఎంపిక

మందమర్రిరూరల్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని డబుల్బెడ్రూం లబ్ధిదారుల ఎంపిక బుధవారం సీఈఆర్ క్లబ్లో లాటరీ పద్ధతిలో ఎంపిక చేస్తామని తహసీల్దార్ సతీష్కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో సమక్షంలో ఎంపిక జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న వారు ఉదయం 11 గంటలకు సీఈఆర్ క్లబ్లో హాజరు కావాలని కోరారు.

పతంగులతో జాగ్రత్త



- చైనా మాంజా విక్రయిస్తే కఠినచర్యలు
- రెండేళ్ళ క్రితం చైనామాంజాతో ఒకరి మృతి
- అవగాహన కల్పిస్తున్న అటవీ అధికారులు

మంచిర్యాల క్రైం, జనవరి 6(ఆంధ్రజ్యోతి) : సం క్రాంతి వచ్చిందంటేనే పిల్లలతో పాటు పెద్దలు సైతం ఉల్లాసంగా, ఉత్సాహంగా పతంగులను ఎగరవేస్తారు. జిల్లా కేంద్రంలోని గంగారెడ్డిరోడ్డులో పతంగులను



ఎక్కువగా అమ్ముంతుంటారు. జిల్లా కేంద్రానికి చెన్నూరు, భీమారం, జైపూర్, జన్నారం, లక్షెట్టిపేట, కొమురంభీం ఆసిఫాబాద్ మండలాల నుంచి పతం గులు కొనేందుకు ఇక్కడికి చిరు వ్యాపారులు వస్తుంటారు. ఒక్కొక్క పతంగి రూ.2 నుంచి మొదలు రూ.500 వరకు అందుబాటులో ఉన్నాయి. చెరకాలు రూ.10 నుంచి రూ.600 వరకు ఉన్నాయి. ఈసారి వివిధ రంగుల్లో అభిమాన లీడర్లు, హీరోలు, కార్టూన్ క్యారెక్టర్లు, జంతులు, పక్షుల బొమ్మలతో ఆకర్షిస్తున్నాయి.

● చైనా మాంజాతో ప్రమాదం

ఐదు సంవత్సరాలుగా మాంజాను ప్రభుత్వం నిషే ధించింది. దీంతో కాటన్ త్రెడ్ మాత్రమే వాడుతున్నారు. మాంజా దారంతో గాలిలో ఎగిరే పక్షులతోపాటు ద్విచక్ర వాహన చోదకులకు తగిలి గాయపడేవారు. దీంతో ప్రభుత్వం ప్లాస్టిక్ దారం, చైనా మాంజాలను నిషేధించింది. ప్రభుత్వం నిషేధించినప్పటికి అక్క డక్కడ వ్యాపారులు చాటుమాటున చైనా మాంజాలతో పాటు ప్లాస్టిక్ దారాన్ని విక్రయిస్తున్నారు.

● ఒకరి సరదా మరొకరికి విషాదం

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల రాళ్లవాగు బ్రిడ్జి వద్ద 2022లో చైనా మంజా వల్ల జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన పాసం భీమన్న మృతి చెందాడు. పాత మంచిర్యాలలో అద్దెకు ఉంటూ కూలీ చేస్తూ జీవనం సాగిస్తుండేవాడు. సంక్రాంతి సందర్భంగా ఇంట్లో కోడి కోసే క్రమంలో చేతికి గాయమైంది. ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకొని తిరిగి వస్తుండగా గాలిపటం ఎగరవేసేందుకు ఉపయోగించిన చైనా మాంజా దారం భీమన్న మెడకు తాకడంతో మెడకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. చైనా మాంజాను నిషేధించాలని పలువురు అభి ప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

గిరాకీ పెరిగే అవకాశం..

గుండా శ్రీనివాస్, పతంగుల వ్యాపారి



గతేడాదితో పోలిస్తే రంగు రంగుల గాలిపటాలు ఎంతో ఆకర్షనీయంగా ఉన్నాయి. ధరలో పెద్దగా ఏం మార్పు లేదు. పిల్లలకు సెలవులు వస్తే వ్యాపారం ఊపందుకునే అవకాశం ఉంది. నాలుగు సంవత్సరాల నుంచి చైనా మాంజా, ప్లాస్టిక్ దారాన్ని పూర్తిగా నిషేధించాం. కేవలం కాటన్ త్రెడ్ను మాత్రమే విక్రయిస్తున్నాం. కొందరు కొనుగోలుదారులు మాంజా దారం కావాలని అడిగినప్పటికి హైదరాబాద్లో దేశీయంగా తయారు చేసిన మామూలు త్రెడ్ను మాత్రమే అమ్ముతున్నాం.

చైనా మాంజా వినియోగిస్తే కఠిన చర్యలు....

- ప్రమోద్రావు, మంచిర్యాల ఎస్హెచ్వో



చైనా మాంజాను అమ్మినా, కొనుగోలు చేసినా నేరమే. చైనామాంజ, ప్లాస్టిక్ దారాన్ని వినియోగించి పతంగులను ఎగరవేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దీంతో ప్రభుత్వం వీటిని నిషేధించింది. వ్యాపారస్థులకు ఇప్పటికే పలుమార్లు కౌన్సెలింగ్ నిర్వహించాం. వాటి వినియోగం నిషేధంపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు చర్యలు చేపడుతున్నాం. చైనా మాంజా అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

కొత్త చట్టాలపై ప్రజలకు అవగాహన

- ఉదయ్కిరణ్ ఎస్సై దండేపల్లి

ఆంధ్రజ్యోతి: నూతన చట్టాలపై ఎలా ముందుకు వెళుతున్నారు.?

ఎస్సై: గత యేడాది జూలై 1నుంచి కొత్త చట్టాలు అమల్లోకి వచ్చాయి. ఆ చట్టాలపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: కొత్త చట్టాలతో ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందా.?

ఎస్సై: కొత్త చట్టాల ద్వారా కేసులో దర్యాప్తులో వేగం చేసి బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది. ఇరువురి మధ్య రాజీ కుదిరించి వారికి సరైన న్యాయం చేస్తున్నామన్నారు.



ఆంధ్రజ్యోతి: కొత్త చట్టాలు ఏపేర్లతో పిలుస్తున్నారు.?

ఎస్సై: కొత్త చట్టాలను భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియమ్ చట్టాలపై మహిళలకు, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: మండలంలోని శాంతిభద్రతల పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

ఎస్సై: శాంతిభద్రతల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం. ఏ చిన్న ఘటన జరిగినా వెంటనే అలర్ట్ అవుతున్నాం. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు.

- ఆంధ్రజ్యోతి, దండేపల్లి

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి కార్యక్ర మంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారుల సమ న్వయంతో కృషి చేయాలని కలెక్టర్ కుమార్దీపక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణిలో అర్జీదారుల నుంచి అదనపు కలె క్టర్ మోతిలాల్, ఆర్డీవోలు శ్రీనివాస్రావు, హరికృష్ణలతో కలిసి దరఖాస్తు లను స్వీకరించారు. పలు మండలాల నుంచి వచ్చిన ప్రజలు దరఖా స్తులు అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 29 దరఖాస్తులు వచ్చాయని, వీటిని పరిశీలించి పరిష్కరిస్తామన్నారు.

నస్పూర్, (ఆంధ్రజ్యోతి): నస్పూర్ మున్సిపాలిటీ 7వ వార్డులో గల బుడగ జంగాల కాలనీలో విద్యుత్, డ్రైనేజీ సౌకర్యాలను కల్పించాలని కలెక్టర్ కుమార్ దీపక్కు వినతి పత్రం అందించినట్లు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నయీమ్ పాషా తెలిపారు.

నెన్నెల, (ఆంధ్రజ్యోతి): ఆవడం కేంద్రంగా మండలాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఆవడం, గంగారం, జెండా వెంకటాపూర్, చిత్తాపూర్, మెట్పల్లి, నార్వాయిపేట, గుండ్లసోమారం, కొత్తూరు, చిన్నవెంకటాపూర్ గ్రామ పంచాయతీలతో కొత్త మండలాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు. ప్రస్తుత మండల కేంద్రం నెన్నెల దూరంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొటున్నారన్నారు. తారాచంద్, ఉయ్యాల మల్లేశ్వరి, దుర్గం రవీందర్, జాడి రాజ్కుమార్, రాజిరెడ్డి, దివాకర్, జలీల్అహ్మద్, జలంపల్లి భీష్మ, తిరుపతి ఉన్నారు.



ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

తాండూర్, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా వాణిలో రెండు దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. రేచినిలో మీసేవ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రజలు వినతి పత్రం అందించారు. గడ్డం శ్రావణ్కుమార్గౌడ్, కృష్ణ, అరవింద్, సాయి, అశోక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మాదారం, మాదారం త్రిఇంక్లైన్, నర్సా పూర్ పంచాయతీలు సింగరేణి ఓపెన్ కాస్టు బొగ్గు గనులతో కనుమరు గయ్యే అవకాశాలున్నందున ప్రజలను మిగితా గ్రామాల్లో సర్దుబాటు అయ్యే అవకాశాలు కల్పించాలని టీడీపీ నాయకులు దాసరి శ్రీనివాస్ మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్కు దరఖాస్తు అందజేశారు. అన్నారం, గంపలపల్లి, తంగళ్లపల్లి, రేపల్లెవాడ, పెగడపల్లిలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని కోరారు.

దండేపల్లి, (ఆంధ్రజ్యోతి): సివిల్ రైట్స్ డేకు అధికారులు హాజరు కావడం లేదని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు ఎంపీ డీవో ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ విజ యకు వినతిపత్రాన్ని అందజేశారు. సంఘం జిల్లా కన్వీనర్ రవికుమార్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి అధికా రులు పూర్తిస్థాయిలో హాజరుకావడం లేదన్నారు. అక్కల సురేష్, దూట సాయికుమార్, శ్రీనివాస్, వినయ్కుమార్ పాల్గొన్నారు.

భీమారం, (ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో రైతులు వివిధ సమస్యలతో వినతిపత్రాలను అందించారని ఎంపీడీవో మధుసూ దన్ తెలిపారు. తహసీల్దార్ సదానందం, వెటర్నరీ డాక్టర్ రాకేష్, వ్యవసాయాధికారి సుధాకర్, అధికారులు పాల్గొన్నారు.

కాసిపేట, (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ సర్వే గడువును పెంచాలని కాంగ్రెస్ నాయకులు బన్న లక్ష్మణ్దాస్, మాజీ సర్పంచు ఉత్తూరి సత్తయ్య, ఓరియంట్ కంపెనీ ప్రధాన కార్యదర్శి ఏను గు తిరుపతిరెడ్డిలు వినతి పత్రం అందించారు. పంచాయతీ కార్యదర్శులు సకాలంలో సమాచారం ఇవ్వకపోవడంతో చాలా మంది సర్వేకు దూరంగా ఉన్నారని తెలిపారు. సర్వే గడవును పొడగించాలని కోరారు.

మెరుగైన పీఆర్సీ సాధిస్తాం

హాజీపూర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మెరుగైన పీఆర్సీని సాధించేలా పీఆర్టీయూటీఎస్ కృషి చేస్తుందని సంఘం ఎన్నికల కమిటీ చైర్మన్ నాగేశ్వర్రావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు విజ యేందర్రాజు, ప్రధాన కార్యదర్శి రాసపల్లి రవిలు పేర్కొన్నారు. సోమవారం దొనబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఆర్ టీయూటీఎస్ క్యాలెండర్లను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్న పీఆర్సీని మెరుగైన ఫిట్మెంట్తో సాధిస్తామన్నారు. ప్రధానోపాధ్యాయులు హనుమాం డ్లు, మండల అధ్యక్షుడు ఆనందరావు పాల్గొన్నారు.

కోటపల్లి, (ఆంధ్రజ్యోతి): జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, మల్లంపేట లోని ఉన్నత పాఠశాల ఆవరణలో పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్య క్షుడు కొట్టె శంకర్ ఆధ్వర్యంలో క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూటీఎస్ నిరం తరం కృషి చేస్తుందన్నారు. కోమట్ల బాపు, హెచ్ఎం మాధవి, నగేష్, మోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భీమిని, (ఆంధ్రజ్యోతి): పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్ను ఎంపీడీవో గంగామోహన్, తహసీల్దార్ బికర్ణ దాస్ విడుదల చేశా రు. మండల అధ్యక్షుడు సైదం వెంకటేష్ మాట్లాడుతూ సీపీఎస్ రద్దు కోసం ఉద్యమం తీవ్రతరం చేస్తున్నామన్నారు. ఎంఈవో కృష్ణమూర్తి, ఎస్సై విజయ్కుమార్, డీటీ గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి రమేష్, అసోసియేట్ అధ్యక్షుడు శంకర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

దండేపల్లి, (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారా నికి పీఆర్టీయూ టీఎస్ కృషి చేస్తోందని సంఘం జిల్లా అధ్య క్షుడు కొట్టె శంకర్ అన్నారు. దండేపల్లిలో క్యాలెండర్లను ఆవి ష్కరించారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో కింద జీతభత్యాలు చెల్లించాలన్నారు. జనార్దన్, రవి, మల్యాల మల్లేష్, మనోహర్, వరలక్ష్మి, రమేష్, తిరుపతి, పాల్గొన్నారు.

నోటరీ లేకుండా సర్టిఫికెట్లు అందించాలి

తాండూర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని నోటరీ, ఎలాంటి షరతులు లేకుండా స్టడీ సర్టిఫికెట్ల ఆధారంగా కులం, ఆదాయం సర్టిఫికెట్లు ఇవ్వాలని పీఆర్టీయూ మండల జనరల్ సెక్రటరీ మధుసూదన్, అధ్యక్షుడు శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మాసాడి శ్రీరాములు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు సోమవారం తహసీల్దార్కు వినతి పత్రం అందించారు. తహసీ ల్దార్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. అనంతరం పీఆర్టీయూ క్యాలెండర్లను విడుదల చేశారు.

ఉపన్యాస పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



బహుమతులు అందిస్తున్న జిల్లా సమన్వయకర్త, ఎంఈవో

జైపూర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 4న నిర్వహించిన మం డల స్థాయి ఉపన్యాసం, ఇంగ్లీష్ ఒలింపియాడ్ పోటీల్లో జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఉపన్యాసంలో ప్రథమ అశ్విత, ఒలింపియాడ్లో తృతీయ జశ్విత నిలిచారు. వీరికి సోమవారం పాఠశాలలో జిల్లా సమన్వయకర్త యశోదర, ఎంఈవో శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్లు బహుమతులు అందించారు. అశ్వితకు ఇంగ్లీష్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్తయ్య జంబోజు రూ.500 నగదు అందజేశారు. వనజాకుమారి, క్రీస్తు కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏఐఎఫ్డీఎస్ ప్లీనరీ కరపత్రాల విడుదల

బెల్లంపల్లి, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్డీఎస్) రాష్ట్ర ప్లీనరీ సమావేశాల కరపత్రాలను సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంసీపీఐయూ ఏఐఎఫ్డీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బన రాజేంద్రప్రసాద్ విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఏఐఎఫ్డీఎస్ పోరాటాలు చేస్తుందన్నారు. ఈ నెల 22, 23 తేదీల్లో హన్మకొండలోని హంటర్ రోడ్డు, బండారి చిరంజీవి హాల్లో ప్లీనరీ జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్లీనరీ సమావేశాల్లో నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

మహేంద్ర సంఘం యూత్ కార్యవర్గం

జన్నారం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): కామన్పల్లి, దేవునిగూడ, కిష్టాపూర్ గ్రామాల మహేంద్ర సంఘం యూత్ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా కోడిజుట్టు నరేష్, అధ్యక్షుడిగా ఒడిపెల్లి ప్రభాకర్, ఉపాధ్య క్షుడిగా కోరుట్ల నాగరాజు, ప్రధాన కార్య దర్శిగా ఒడిపల్లి అంజయ్య, కోశాధికా రిగా ఒడిపల్లి రాజన్న, ప్రచార కార్యద ర్శిగా మదిరె నవీన్లను ఎన్నుకున్నారు. అనంతరం నాయకులు ఎన్నికైన సభ్యు లను ఘనంగా సత్కరించారు.

ట్రైబల్ డెవలప్మెంట్ సొసైటీ కార్యవర్గం

కాసిపేట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీల అభివృద్ధికి పనిచేసే కొము రంభీం ట్రైబల్ డెవలప్మెంట్ సొసైటీ మండల కమిటీని సోమవారం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొడప ప్రేమ్సాగర్ ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా కొడప జంగుబాబు, ఉపాధ్యక్షుడిగా టే కం మధు, ప్రధాన కార్యదర్శిగా ప్రశాం త్, సభ్యులుగా కొడప రాహుల్, వెద్మ తిరుపతి, భీంరావులను ఎన్నుకున్నారు.

ఉచిత కుట్టు మిషన్కు దరఖాస్తుల స్వీకరణ

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర క్రైస్తవ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అర్హత గల క్రైస్తవ మైనార్టీ మహిళల నుంచి ఉచిత కుట్టు మిషన్లకు ఆన్లైన్లో దర ఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20వ తేదీలోగా tgobmms.cgg.gov.inలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మంచిర్యాల క్రైం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో క్యాలెండర్ను విశ్వనాథ ఆలయంలో సోమవారం ఆవిష్కరిం చారు. ముక్త శ్రీనివాస్, కటకం హరీష్, బాలమోహన్, వంశీకృష్ణ, పాల్గొన్నారు.

ఉన్నత చదువులు చదివి ఉత్తమపౌరులుగా ఎదగాలి

కాసిపేట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): గిరిజన గూడాల్లోని యువకులు ఉన్నత చదువులు చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని బెల్లంపల్లి ఏసీపీ రవికు మార్ అన్నారు. సోమవారం దేవాపూర్ పోలీస్స్టేషన్ పరిధిలోని పాత తిర్మలాపూర్లో నిర్వహించిన పోలీ సులు మీ కోసంలో మాట్లాడారు. చదువు వల్ల సమా జంలో గౌరవం లభిస్తుందన్నారు. ప్రతీ ఒక్కరు చదువు కుని ఉన్నత ఉద్యోగాలు చేయాలని సూచించారు. పోలీ సులు ఉన్నది ప్రజల భద్రత కోసమేనని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలన్నారు. సంఘ విద్రోహ శక్తులకు సహకరిస్తే అభివృద్ధికి ఆటం కం ఏర్పడి ప్రజా సంక్షేమం దెబ్బతింటుందన్నారు. గ్రామాల్లో అనుమానస్పద వ్యక్తులు కనబడితే పోలీ సులకు సమాచారం అందించాలన్నారు. అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని సూచించారు. సమ స్యలు ఎదురైతే పోలీసులకు తెలియజేయాలన్నారు.



గిరిజనులకు దుప్పట్లు అందజేస్తున్న ఏసీపీ రవికుమార్

చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని గిరిజన కుటుం బాలకు దుప్పట్లు, రగ్గులు, సరుకులు అందజేశారు. గిరిజన కుటుంబాలతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. మందమర్రి సీఐ శశిధర్రెడ్డి, దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు, పోలీసులు, నాయకులు పాల్గొన్నారు.

ఉచిత కంటి ఆపరేషన్లు

వేమనపల్లి, (ఆంధ్రజ్యోతి): నీల్వాయి పోలీసుల ఆధ్వర్యంలో పలు గ్రామాలకు చెందిన 25 మం దికి సోమవారం ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించినట్లు ఎస్ఐ శ్యామ్ పటేల్ తెలిపారు. ఇటీవల వేమనపల్లి ఆశ్రమ పాఠశాల ఆవ రణలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయగా ఇందులో కంటి సమస్యలతో బాధపడుతున్న 67 మందిని గుర్తించారు. ఇందులో 25 మందికి సోమవారం చెన్నూరులో కంటి ఆపరేషన్లు చేశారు. శంకర్ నేత్రాలయ వైద్యులతో ఆపరేషన్లు చేయించామని, కళ్లద్దాలు కూడా అందజేశామని ఎస్ఐ తెలిపారు.

కూరగాయల వ్యాపారులకు సదుపాయాలు కల్పించాలి



కూరగాయల మార్కెట్ను పరిశీలిస్తున్న కలెక్టర్

బెల్లంపల్లి, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : కూరగాయల మార్కెట్లో వ్యాపారులకు అన్ని రకాల సదుపాయాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కూరగాయల మార్కెట్, డంపింగ్ యార్డులను పరిశీలించి మాట్లాడారు. కూరగాయల వ్యాపారులకు మూత్రశా లలు, మరుగుదొడ్లు, తాగునీటి సమస్య లేకుండా చూడాలని పేర్కొన్నారు. పట్టణంలో పారిశుధ్య పనులను మున్సి పల్ అధికారులు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. తడి, పొడి చెత్తను వేరు వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. అనంతరం కన్నాల జాతీయ రహదారి పక్కన ఉన్న మిషన్ భగీరథ పంప్ హౌజ్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ను ఆదేశించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ప్లాస్టిక్ నివారణపై అవగాహన

గర్మిళ్ల, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ ఉపయో గం వల్ల కలిగే కాలుష్యం, ఇతర నష్టాలపై జిల్లా కేంద్రంలోని జన్మభూమినగర్లోని ఎథిక్ అకాడమీ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. పేపర్ బ్యాగులను వాడాలని సూచించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన పేపరు బ్యాగులను వివిధ దుకాణాల యాజమానులకు అందించారు. ప్లాస్టిక్ నివారణపై అవగాహన కల్పించేందుకు ఈ వారం పేపర్ ఓవర్ ప్లాస్టిక్గా జరుపుతామని పాఠశాల డైరెక్టర్ చరణ్రెడ్డి తెలిపారు.

కనీస అభ్యసన సామర్థ్యాలు పెంచాలి

కాసిపేట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంచాలని ఎంఈవో వెంకటేశ్వర స్వామి అన్నారు. సోమవారం మల్కేపల్లి స్కూల్ కాంప్లెక్స్లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మండలంలోని 22 ట్రైబల్ వెల్ఫేర్ పాఠ శాలల్లో విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలు పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యా ర్థుల సామర్థ్యాలను రోజు పరీక్షించాలన్నారు. ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్, ఉపాధ్యా యులు లక్ష్మయ్య, విమల, చందు పాల్గొన్నారు.

విద్యుత్పై అవగాహన

కన్నెపల్లి, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): విద్యుత్, పోలీసు శాఖల ఆధ్వర్యంలో కన్నెపల్లిలో సోమవారం మెట్పల్లి, నాయకునిపేట గ్రామల రైతులకు విద్యుత్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. డీఈ రాజన్న, తాండూర్ సీఐ కుమారస్వామిలు మాట్లాడుతూ రైతులు విద్యుత్ వాడడంలో జాగ్ర త్తలు తీసుకోవాలన్నారు. తడి చేతులతో మోటార్లను ఆన్ ఆఫ్ చేయవద్దన్నారు. ఏమైనా సమస్యలుంటే విద్యుత్ అధికారులకు తెలియజేయాలని సూచిం చారు. రూరల్ ఏడీఈ రవికుమార్,ఎస్ఐ గంగారాం, ఏఈ రాజనర్సు, సబ్ ఇంజనీర్ రాహుల్ పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

గర్మిళ్ల, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరి ష్కరించాలని మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు హరికృష్ణ సోమవారం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్రావుకు మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. వేతనాలు పెంచాలని, వయస్సు పైబడిన వారి స్థానంలో పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వా లని, సబ్బులు, నూనెలను అందించాలని కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

కాసిపేట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మండల కేం ద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు ప్రదీప్ పదిమంది లబ్ధిదారులకు రూ.4.13 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. రమేష్, ముత్యాల రాజమౌళి, గోలేటి స్వామి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.



మామిడిలో పూత అంతంతే..

- దిగుబడిపై ప్రభావం చూపే అవకాశం
- వాతావరణ పరిస్థితులే కారణం

6



పతంగులతో జాగ్రత్త

- చైనా మాంజా విక్రయిస్తే కఠినచర్యలు
- రెండేళ్ళ క్రితం చైనామాంజాతో ఒకరి మృతి
- అవగాహన కల్పిస్తున్న అటవీ అధికారులు

7

ప్రశ్నార్థకంగా డబుల్ బెడ్రూం ఇళ్లు

- నిర్మాణం పూర్తయినా పంపిణీకి నోచని వైనం
- ఇందిరమ్మ ఇంటి పథకంతో అయోమయం
- డబుల్ ఇళ్ల ప్రస్తావన తీయని కాంగ్రెస్ ప్రభుత్వం
- నూతన ఇళ్లు నిర్మించేందుకే సర్కారు మొగ్గు

మంచిర్యాల, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): సొంత ఇల్లు లేని నిరుపేదలకు పక్కా ఇల్లు నిర్మించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అయితే బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ల పరిస్థితి ఏమిటనేది సందిగ్ధంలో పడింది. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీకి నోచుకోలేదు. అప్పటి పాలకుల నిర్లక్ష్యం వల్ల కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఇళ్లు వృథాగా పడి ఉన్నాయి. రాష్ట్రంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని ప్రకటించడంతో ఇప్పటికే నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్రూం ఇళ్ల భవితవ్యంపై నీలినీడలు అలుముకున్నాయి.



మంచిర్యాల రాజీవ్‌నగర్‌లో వృథాగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లు

పంపిణీకి నోచుకోని ఇళ్లు...

మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి నియోజకవర్గాల పరిధిలో మొత్తం 1,656 డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరయ్యాయి. వాటిలో 1206 ఇళ్ల నిర్మాణం పూర్తి కాగా, మరో 160 నిర్మాణ దశలో ఆగిపోయాయి. నిర్మాణం పూర్తయిన వాటిలో కేవలం 330 ఇళ్లను మాత్రమే లబ్ధిదారులకు అందజేశారు. మరో 1176 ఇళ్లు పంపిణీ చేయాల్సి ఉండగా సంవత్సరాలు గడుస్తున్నా వాటికి ముహూర్తం కలిసిరావడం లేదు. వాటి నిర్మాణం కోసం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కొక్కదానికి రూ.5.30 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణం ప్రారంభించింది. విడుతల వారీగా రూ.86.68 కోట్లు మంజూరుకాగా రూ. 62 కోట్లు ఖర్చు చేశారు. ఇందులో 1406 ఇళ్లకు మాత్రమే టెండర్ ప్రక్రియ పూర్తిచేసి నిర్మాణాలు చేపట్టారు.

మంచిర్యాల నియోజకవర్గానికి 650 ఇండ్లు మంజూరు కాగా 360 పూర్తయ్యాయి. ఇందులో కేవలం 330 ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించగా, మిగతా చోట్లా ఎక్కడ కూడా పంపిణీ చేసిన దాఖలాలు లేవు.

చెన్నూరు నియోజకవర్గంలో 846 ఇళ్లు మంజూరు కాగా ఒక్కటి కూడా పంపిణీకి నోచుకోలేదు. బెల్లంపల్లి నియోజక వర్గానికి మంజూరైన 160 ఇళ్లలో ఒక్క నిర్మాణం కూడా పూర్తికాలేదు. ఇళ్లన్నీ కూడా నిర్మాణ దశలోనే ఆగిపోయాయి. ప్రస్తుతం అవన్నీ వృథాగా మారే అవకాశాలు ఉన్నాయి.

లబ్ధిదారులను ఎంపిక చేసినా..

రెండు పడక గదుల ఇండ్ల కేటాయింపునకు సంబంధించి మంచిర్యాల నియోజకవర్గంలో లబ్ధిదారుల ఎంపిక పూర్తయింది. మొదటి విడుతలో భాగంగా జిల్లా కేంద్రంలో 360 గృహాలను అర్హులకు కేటాయించేందుకు అధికారులు ప్రాథమిక విచారణ ప్రారంభించారు. ఇందులో భాగంగా మీ-సేవ ద్వారా అందిన 2,958 ధర ఖాస్తులను పరిశీలించిన అధికారులు వార్డుల వారీగా 1621 మందిని అర్హులుగా గుర్తించి, వారి జాబితాను 2022 ఆగస్టు 29న మున్సిపల్, తహసీల్దార్ కార్యాల యాల్లో ప్రచురించారు. జాబితాపై ఆక్షేపణలు ఉంటే అది ప్రచురితమైన తేదీ నుంచి ఏడు రోజుల్లోగా తెలియజేయాలని సూచించారు. ప్రాథమిక జాబితా పట్ల అందే ఆక్షేపణలను పరిగణలోకి తీసుకొని తుది జాబితా విడుదల చేయనున్నట్లు అధికారులు ప్రకటించారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్రాంతి పండుగకు అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేయాలని ఆదేశించినప్పటికీ పూర్తిస్థాయిలో పంపిణీ జరుగలేదు.

కొత్త నిర్మాణాలకే మొగ్గు....

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ' పథకంలో భాగంగా కొత్త ఇళ్లను నిర్మించే అవకాశాలే మెండుగా ఉన్నాయి. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా నమూనా రూపొందించింది. ఆ నమూనా ప్రకారమే ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నారు. వాటినే లబ్ధిదారులకు పంపిణీ చేయాలనే తలంపుతో ఉన్నారు. మొదటి విడుతలో స్థలం ఉన్నవారు, ఇళ్లు ఉండి కూలిన వారికి ప్రాధాన్యం ఇవ్వాలనే యోచనలో ప్రభుత్వ యంత్రాంగం ఉంది. ఆ తరువాత స్థలం లేని వారికి నేరుగా ఇళ్లు ఇచ్చే ప్రక్రియను చేపట్టనున్నారు. ఇదే విషయమై కలెక్టర్ నేతృత్వంలో ఎంపీడీవో ప్రత్యేకాధికారిగా బృందాలను ఏర్పాటు చేసింది. ఆ బృందాల ఆధ్వర్యంలో అర్హుల గుర్తింపునకు సర్వే తుది దశకు చేరుకుంది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రణాళికలో బీఆర్ఎస్ సర్కారు నిర్మించిన డబుల్ ఇళ్ల ప్రస్తావన లేకపోవడంతో ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసుకున్న వాటి పరిస్థితి ఏమిటనే సందేహాలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

"ఇందిరమ్మ" వర్తించేనా...?

జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్‌లో 2007-08లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పథకం కింద ఇళ్లు లేని నిరుపేదలకు సర్వే నెంబర్ 345లో నివేశన స్థలాలు పంపిణీ చేసింది.

మిగతా 7వ పేజీలో

నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి



కేంద్రీయ విద్యాలయం నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

హాజీపూర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : కేంద్రీయ విద్యాలయం నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. సోమవారం గుడిపేటలో నిర్మిస్తున్న కేంద్రీయ విద్యాలయం నిర్మాణ పనులను సందర్శించి అధికారులు, గుత్తేదారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయం ద్వారా విద్యార్థులకు గుణాత్మక విద్యను అందుతుందని, క్రీడా రంగంలో విద్యార్థులను రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచే విధంగా ప్రోత్సహిస్తామన్నారు. గుత్తేదారులు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

భజన చేస్తూ ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరసన



కలెక్టరేట్ ఎదుట శిబిరంలో ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరసన

నస్పూర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మె సోమవారం 28వ రోజుకు చేరింది. శిబిరంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటం ఎదుట భజన, పూలతో పూజించి నిరసన నిర్వహించారు. తమ హక్కులను ప్రభుత్వం పరిష్కరించాలని జేఏసీ అధ్యక్షురాలు సుమలత, ప్రధాన కార్యదర్శి రాజన్నలు కోరారు. శిబిరాన్ని రిటైర్డ్ ఆర్‌జెడీ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుహాసిని సందర్శించి మద్దతు తెలిపారు. హక్కుల సాధనకు పోరాటం చేయాలని, ఉద్యమం ద్వారానే హక్కులు సాధించుకునే అవకాశం ఉంటుందన్నారు.

హమాలీ కార్మికుల ధర్నా



ధర్నా చేస్తున్న హమాలీ కార్మికులు

నస్పూర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): సివిల్ సప్లయి హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సోమవారం హమాలీ కార్మికులు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల దాసు మాట్లాడుతూ ఆరు రోజులుగా హమాలీ కార్మికులు సమ్మె చేస్తున్నారని, వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షుడు మిట్టపల్లి పౌల్, కార్మికులు పానుగంటి సత్యనారాయణ, తిప్పని సత్తయ్య, గుర్రాల సంపత్, రాజన్న, చంద్రశేఖర్, శ్రీనివాస్, బాపన్న పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

లక్షెట్టిపేట, జనవరి 6(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం ఐసీడీఎస్ కార్యాలయంలో కార్యకర్తలు ఆయాలు వినతిపత్రం అందజేశారు. జీపీఎస్ ద్వారా ప్రతీ పని ఫొటోలు పెట్టాలనే ఆదేశాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. చాలా కాలంగా పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు అందించాలన్నారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సీడీపీవో రేష్మాకు అందజేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు శంకరమ్మ, లక్ష్మి, శారద, లిల్లీ, వసంత, ప్రతిభ పాల్గొన్నారు.

రైతుభరోసా రూ.15 వేలు ఇవ్వాలి





లక్షెట్టిపేట, చెన్నూరులో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

లక్షెట్టిపేట, జనవరి 6(ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతుభరోసా రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఊత్కూర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాస్తారోకో చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్‌రావు మాట్లాడుతూ యేటా రైతుకు పంట పెట్టుబడికి రూ.15వేలు ఇస్తామంటూ ఏడాది అనంతరం రూ.12వేలు ఇస్తామనడం సరికాదన్నారు.

నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు, రైతులు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. రైతులకు రూ.15 వేలు ఇచ్చే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. పోలీసులు నాయకులకు నచ్చ జెప్పడంతో రాస్తారోకో విరమించారు. డీసీఎం ఎస్ చైర్మన్ తిప్పని లింగన్న, మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్‌గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్, మండల అధ్యక్షుడు చుంచు చిన్నయ్య, కౌన్సిలర్ చాతరాజు రాజన్న, దండేపల్లి మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

చెన్నూరు, (ఆంధ్రజ్యోతి) : రైతులను సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేస్తున్నాడని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. రైతు భరోసా యేటా రూ.15 వేలు ఇస్తామని చెప్పి రూ.12 వేలు ఇస్తామనడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు సోమవారం చెన్నూరు పట్టణంలో ధర్నా నిర్వహించారు. రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని దహనం చేశారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఏడాదిగా రైతు భరోసా రూ. 15 వేలు ఇస్తామని ఊరించి రూ. 12 వేలు ఇస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమేనని తెలిపారు. మాయమాటలు చెప్పి రైతులతో ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చాక అన్యాయం చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులను అన్ని విధాలుగా ఆదుకొన్నామన్నారు. ప్రభుత్వం వెంటనే రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జైపూర్, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు రైతులకు మద్దతుగా ధర్నా నిర్వహించారు. చెన్నూరు నియోజకవర్గ నాయకుడు రాజారమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద రూ. 15 వేలు ఇస్తానని మాట ఇచ్చి చివరకు రూ. 12 వేలు ఇస్తామని ప్రటించడం రైతులను మోసం చేయడమేనని తెలిపారు.నాయకులు అరవిందరావు, తిరుపతి, లింగస్వామి, జగన్, శేఖర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సంక్షేమం సాధ్యం

- ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తాం
- మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

మంచిర్యాల క్రైం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. ఈ నెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు అమలు సందర్భంగా ఐబీ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చిత్ర పటాలకు సోమవారం క్షీరాభిషేకం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. క్యాబినేట్ ఆమోదం తెలపడంతో బాణసంచాలు కాలుస్తూ స్వీట్లు పంపిణీ చేశారు.

ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి జాబ్ క్యాలెండర్ ప్రకారం 24 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలి పారు. రైతు భరోసాపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ఎవ రైతే వ్యవసాయం చేస్తారో వారికి పెట్టుబడి సాయం కింద అందిస్తామన్నారు. బీడు భూములకు, రాళ్లు, రప్పల భూములకు ఇవ్వడం జరగదన్నారు. పెద్దల జేబులు నింపేందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు కార్యక్రమాన్ని చేపట్టిందని విమర్శించారు. వారి హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు.

త్వరలో 10 నుంచి 12 లక్షల రేషన్ కార్డులను అందజేస్తామని, దీనికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టామన్నారు. ప్రజలను విస్మరించడం వల్లనే బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించారన్నారు. కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ప్రాణాలకు తెగించి కరోనా కాలంలో, ముంపు సమయంలో పార్టీ పిలుపు మేరకు ముందుకు వచ్చి సాయం చేశారని, వారి రుణం తీర్చుకోలేనిదన్నారు. బీజేపీ అంటేనే భారతీయ ఝూటా పార్టీ అని, ఎన్నికల సమయంలో చైనా, పాకిస్తాన్, రాముడు, కృష్ణుడు అంటూ ప్రజలను మభ్య పెడుతూ రాజకీయం చేస్తుందన్నారు. అది కేవలం పెట్టుబడి దారి పార్టీ అని విమర్శించారు.

ఈ సందర్భంగా కొన్ని పత్రికలు ప్రతిపక్షంలో ఉన్న ట్టులాగే చూస్తుందని, ఎంత పెద్ద కార్యక్రమం చేసినా తమను గుర్తించడం లేదని, మీడియాను కాదు ప్రజలను నమ్ముకున్నాం, ప్రజలే మాకు అండగా ఉంటారని ప్రింట్ మీడియాలో కొందరిని ఆయన విమర్శించారు. మున్సిపల్ వైస్ చర్మన్ మహేష్, పూదరి తిరుపతి, చిట్ల సత్య నారాయణ, పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్, మేరుగు బానేష్, పెంట రజిత, గజ్జెల హేమలత పాల్గొన్నారు.

మంచిర్యాల అభివృద్ధికి కృషి చేస్తా

మంచిర్యాల క్రైం, (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల అభివృద్ధితో రాష్ట్రంలోనే ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. సోమవారం మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నారు. మంచిర్యాల మున్సిపాలిటీని అభివృద్ధి చేసి రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచడమే తమ లక్ష్యమన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు తీర్మానాలు చేశారు. చైర్మన్ ఉప్పలయ్య, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

వందేభారత్ రైలును మంచిర్యాలలో ఆపాలి



కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్నకు వినతి పత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్-నాగ్‌పూర్ మధ్య నడుస్తున్న వందే భారత్ రైలును మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో ఆపేలా చర్యలు తీసుకోవాలని సోమవారం హైద్రాబాద్‌లోని చర్లపల్లి రైల్వేస్టేషన్ ప్రారంభానికి వచ్చిన కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్నకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వినతిపత్రం అందించారు. కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ నివేదిక మేరకు సౌత్ సెంట్రల్ రైల్వేలో ఆదాయపరంగా మంచిర్యాల రైల్వేస్టేషన్ నాన్ సుబర్బన్ గ్రేడ్ రైల్వేస్టేషన్ జాబితాలో 30వ స్థానంలో ఉందని, అత్యధిక ఆదాయం ఉన్న మంచిర్యాల రైల్వేస్టేషన్‌లో వందేభారత్ రైలుతో పాటు ఇతర రైళ్లను ఆపాలని కోరారు. నాయకులు వెంకటేశ్వర్‌రావు, ముకేష్ గౌడ్, మురళీధర్, జయరామారావు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం కలెక్టరేట్ ఆవరణలో ఇందిరా మహిళ శక్తి పథకంలో భాగంగా ముల్కల్ల పంచాయతీలోని వీరాంజనేయ గ్రామ సంఘం రాజరాజేశ్వరి చిన్న సంఘం సభ్యురాలు సుద్దాల విజయ పొందిన సంచార చేపల విక్రయ వాహనాన్ని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ చేపల విక్రయ వాహనంలో తాజా చేపలు, ఫిష్ ఫ్రై లభిస్తాయని తెలిపారు. చేపలు పొందేందుకు 7416639967లో సంప్రదించవచ్చన్నారు. అదనపు కలెక్టర్ మోతిలాల్, డీఆర్‌డీవో కిషన్, ఆర్డీవోలు శ్రీనివాస్‌రావు, హరికృష్ణ ఉన్నారు.



చేపల వాహనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ కుమార్‌దీపక్

జిల్లా ప్రాజెక్టులు రాష్ట్రస్థాయిలో రాణించాలి

రాష్ట్రస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన, రాష్ట్ర ఇన్‌స్పైర్ అవార్డుల ప్రదర్శనలో జిల్లా ప్రాజెక్టులు ఎంపికకావాలని కలెక్టర్ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో జరుగుతున్న ప్రదర్శనలో పాల్గొనేందుకు వెళుతున్న బస్సును జెండా ఊపి ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో 31 మంది విద్యార్థులు గైడ్ టీచర్లు మొత్తం 50 మంది ఈ నెల 7 నుంచి 9 వరకు జరిగే రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొంటారని తెలిపారు. డీఈవో యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు పాల్గొన్నారు.

తుది ఓటరు జాబితా విడుదల

ఎస్ఎస్ఆర్ 2025లో భాగంగా జిల్లాలోని మూడు శాసనసభ నియోజకవర్గాలకు చెందిన తుది ఓటరు జాబితా విడుదల చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో 96,964 మంది పురుషులు, 99,049 మంది మహిళలు, 7గురు ట్రాన్స్‌జెండర్లు, 8 మంది ఎన్ఆర్ఐ, 141 మంది సర్వీసు ఓటర్లు ఉన్నారన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో 88,109 మంది పురుషులు, 90286 మంది మహిళలు, 13 మంది ట్రాన్స్‌జెండర్లు, ఇద్దరు ఎన్ఆర్ఐ, 179 మంది సర్వీసు ఓటర్లు ఉన్నారని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గంలో 1,39,306 మంది పురుషులు, 1,42,421 మంది మహిళలు, 26 మంది ట్రాన్స్‌జెండర్లు, 26 మంది ఎన్ఆర్ఐలు, 364 మంది సర్వీసు ఓటర్లు ఉన్నారని తెలిపారు.